## వేడుకగా శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి పుష్పయాగం



**బుచ్చి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో వేడుకగా పుష్పయాగం నిర్వహించారు.రకరకాల పుష్పాలు తీసుకొని వచ్చి స్వామి వారికి అభిషేకించారు.పెద్దఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉభయకర్తలుగా ఆదూరు పూర్ణచంద్రరావు,హరిణి కుటుంబసభ్యులు వ్యవహరించారు.పుష్పయాగంలో అర్చకులు పుష్పయాగం యొక్క విశిష్టతను గురించి వివరించారు.తిరుమల కొండపైన వికసించిన ప్రతి పుష్పం,స్వామి వారి సన్నిధానినికి చేరిన ప్రతిపుష్పం తామెంతో పుణ్యం చేసుకున్నామని ఆనందపడుతాయని అన్నారు.అలాగే ఈ పుష్పయాగంలో స్వామి వారి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి పుష్పం,ప్రతి ఒక్కరు ఎంతో పుణ్యం చేసుకున్నవారేనని అర్చకులు వివరించారు.నరసింహాచారి,చంద్రస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పుష్పయాగం అనంతరం భక్తులకు పుష్పాలు అందజేశారు.కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.

## మా కన్న బిడ్డను మాకు తెచ్చిస్తారా...కుటుంబాన్ని ఆదుకుంటారా !




**కావలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** కావలి సమీపంలోని కడనూతల గ్రామంలో వున్న ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలపై వున్న నమ్మకంతో తమ కన్న బిడ్డ ప్రదీప్‌ను కళాశాలలో చేర్పిస్తే ర్యాగింగ్ భూతంతో పొట్టనపెట్టుకున్నారని రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్న ప్రదీప్ తల్లిదండ్రులు లక్ష్మికుమారి, పెంచలయ్యలు తెలిపారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని జరిగిన దారుణంపై గగ్గోలు పెడుతూ కళాశాల ప్రిన్సిపాల్ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడుతూ మాట్లాడారు. కుటుంబానికి పెద్దదిక్కుగా వుండాల్సిన తన కుమారుడుని ఈ కళాశాలలో ర్యాగింగ్ వేధింపులు ఆత్మహత్య చేసుకునేలా చేశారని వాపోయారు.తన బిడ్డపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో చేర్పిస్తే తమ చేతికి మాంసపు ముద్దని అందజేశారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కావలి ఏరియా వైద్యశాలలో తన కుమారుడి మృతదేహం పోస్టుమార్టమ్ జరుగుతున్న తరుణంలో తాము విలపిస్తుంటే కళాశాల ప్రిన్సిపాల్ వచ్చి తన చేతిలో చేయి పెట్టి బిడ్డ పోయిన బాధ తమకు వుందని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చాడన్నారు. ఈ కళాశాల బాధ్యులైన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడటం జరిగిందని ఆయన కావలికి రాగానే అన్ని విధాల ఆదుకుంటామని బాస చేసి చెప్పారన్నారు. అయితే కళాశాల ప్రిన్సిపాల్ తమ ఫోన్లు ఎత్తడం లేదన్నారు. దీంతో మాయమాటలు చెప్పి మోసగించాడన్న అభిప్రాయం ఏర్పడిందన్నారు. మృతదేహాన్ని తమ సొంత గ్రామమైన అనంతసాగరం మండలం శంకరనగరానికి తీసుకెళితే ఆ మండలం పోలీసులు కావలి పోలీసులు భారీగా తరలివచ్చారన్నారు.ఎక్కడ మృతదేహాన్ని కళాశాలకు తీసుకెళుతామోనన్న భయంతో పోలీస్ బలగాలను పంపి శవాన్ని పూడ్చే దాకా కాపలా కాశారని వారు వాపోయారు. అంతేకాకుండా వైద్యశాలకు కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు కొంతమంది వైసిపి నేతలు వచ్చి ఎమ్మెల్యే మీకు న్యాయం చేస్తారని అధైర్యపడవద్దని చెప్పిన వారు మోహం చాటేశారన్నారు.దీంతో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వచ్చారని తెలుసుకొని ఇంటికి వెళ్లామన్నారు. అక్కడ ఒక రూములో కూర్చోబెట్టారన్నారు. ఎమ్మెల్యే వచ్చి మాట్లాడతారని చెప్పారన్నారు. ఇంతలో ఏమైందో తెలియదు కాని ఓ కానిస్టేబుల్ వచ్చి ఇక్కడ కూర్చోకూడదని ఏదైనా వుంటే సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌తో మాట్లాడాలని బయటకు పంపేశారన్నారు. ఆశలన్ని అడియాశలయ్యాయన్నారు. దీంతో మీడియాని ఆశ్రయించి తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తున్నామన్నారు.ఇప్పటికైనా తమ కన్న బిడ్డను తెచ్చిస్తారా, కుటుంబాన్ని ఆదుకుంటారా అంటూ ఆమె ఎమ్మెల్యేని డిమాండ్ చేశారు. తమ బిడ్డను బాగా చదివించి ఇంటికి ఆదరువుగా వుంటాడన్న తమ కన్నకలలు అడియాశలయ్యాయన్నారు.తమ గ్రామంలో సెంటు భూమి, ఆస్తిపాస్తులు కూడా లేవన్నారు. కాయకష్టం చేసుకుంటూ బిడ్డను చదివించానన్నారు. తన భర్త ఆరోగ్యం బాగలేదన్నారు. మాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో కుటుంబ సభ్యులు ఈశ్వర్, జయంతి తదితరులు పాల్గొని మాట్లాడారు.

## త్వరలో అందరికీ ఇళ్లపట్టాలు అందజేస్తాం



**నెల్లూరు హరనాథపురం, ఫిబ్రవరి25,ప్రభాతవార్త** నారాయణరెడ్డిపేట,కోడూరుపాడు ప్రాంతాల నిర్వాసితులకు వీలైనంత త్వరగా ఇళ్లపట్టాలు ఇప్పిస్తామని నెల్లూరు ఎంపీ,రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు.శనివారం ఆయన క్యాంపు కార్యాలయం లో వైసీపి నేత లచ్చారెడ్డి ఆధ్వర్యంలో 100మంది ఆ ప్రాంత వాసులు ఎంపీ ఆదాలను కలిసి సమస్యలను విన్న వించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 2014లో తాను రూరల్ నియోజకవర్గ బాధ్యతలు చేపట్టినప్పుడుపట్టాలను పంపిణీ చేశామని గుర్తుచేశారు.ఇంకా 300మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు.త్వరలోనే నివాసస్థలాలు అందజేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విజయా డైరీ చైర్మన్ రంగారెడ్డి,కోడూరు కమలాకర్‌రెడ్డి,కార్పోరేటర్లు నాగరాజు,మేకల రామ్‌మోహన్‌యాదవ్,అంజిరెడ్డి,సుధాకర్‌యాదవ్,స్వర్ణా వెంకయ్య,నాగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పేర్నాటి కోటేశ్వర్‌రెడ్డి,అల్లాభక్షు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మెడికల్ విద్యార్థి మృతి

**నెల్లూరు క్రైమ్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ ప్రాంతంలోని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా ఇరువురు విద్యార్థులు తీవ్ర గాయాలపాలైయ్యారు.శుక్రవారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది.ట్రాఫిక్ఎస్సై స్ రంగనాథ్‌గౌడ్ వెల్లడించిన మేరకు ఈ విధంగా ఉంది.నెల్లూరు జాతీయ రహదారిపై నారాయణ మెడికల్‌కాలేజీలో రెండవ సంవత్సరం చదువుతున్న యామిని(29),శ్రావణి(26) విద్యార్థులు అటువైపు వెళ్తుండగా చెన్నైనుంచి టిఎస్09 ఎఫ్‌వై 5588 అనే కారు వీరిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో యామిని అక్కడికక్కడే మృతి చెందింది.శ్రావణి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు.మృతి చెందిన విద్యార్థిస్వస్థలం తిరుపతి.గాయపడిన విద్యార్థి శ్రావణి స్వస్థలం కృష్ణాజిల్లా.ఇరువురు నారాయణా వైద్య కళాశాలలో రెండవ సంవత్సరం మెడికల్ విద్యను అభ్యసిస్తున్నారు.ఈ సంఘటన పట్ల తోటి విద్యార్థులు కన్నీరు పర్యంతమైయ్యారు.పోలీసులు కేసు నమోదు చేశారు.

## పాతకక్షల నేపథ్యంలో యువకుడు దారుణ హత్య



**నెల్లూరు క్రైమ్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త**నెల్లూరు రూరల్ ప్రాంతంలో 3రోజుల క్రితం జరిగిన హత్యా ఘటన మరువకముందే నగరంలో మరో దారుణ హత్య జరిగింది.నెల్లూరు నగరంలోని వీవర్స్ కాలనీకి చెందిన బిరుదవోలు మహేష్(23) హత్యకు గురైయ్యారు.వృత్తి రిత్యా ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.గత రెండు నెలల క్రితం వేదాయపాలెం ప్రాంతానికి చెందిన కొందరితో స్వల్పపాటి ఘర్షణ ఆర్టీసీ ప్రాంతంలో జరిగింది.అప్పటి నుండి పాతకక్షలు పెరిగాయి.మహేష్ తన నివాసం ఉండే ప్రాంతంలో క్యారమ్‌బోర్డు ఆడుతుంగా ముసుగులు వేసుకున్న బైక్‌పై వచ్చి నిర్ధాక్షన్యంగా కత్తులతో దాడిచేశారు.హతుడు మహేష్ అక్కడికక్కడే మృతిచెందాడు.ఈ ఘటన తెలుసుకున్న పోలీసులువెంటనే అక్కడికి వచ్చి మహేష్‌ను ఆసుపత్రికి తరలించగా ఆపాటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఘటనా స్థలంలో పోలీసులు సాక్షులను విచారించారు.పాతకక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగి ఉంటుందని పోలీసులు బావిస్తున్నారు.పోలీసులు ఎంత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నప్పటికీ నగరంలో ఎదో ఒక ప్రాంతంలో రోజూ చిన్నపాటి గొడవలు చోటుచేసుకుంటున్నాయి.కొంతమంది పాత నేరస్తులు ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ హత్య సంఘటన స్టోన్‌హౌస్ పేట పోలీసులు విచారణ వేగవంతం చేసి కారకులను అరెస్టు చేసే దిశలో చర్యలు ప్రారంభించారు.మహేష్ మృతదేహాన్ని వారి బంధువులకుఅప్పగించారు.సిఐ సుబ్బారావు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ

**నెల్లూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త-వైద్యం** నగరంలో ఉన్న స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎం.పెంచలయ్య ఆకస్మికంగా శనివారం తనిఖీలు చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయా సెంటర్ల యజమానులకు స్కానింగ్ వివరాలు, రిజిస్టర్లు, సంబంధిత రికార్డులు స్కాన్ సెంటర్లలో మెయింటైన్ చెయ్యాలని సూచించారు. ప్రతి నెల 5వ తారీఖులోపు ఫామ్-ఎఫ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపించాలన్నారు. పంపించని యెడల ఆ స్కానింగ్ సెంటర్లకి నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్స్ లేకుండా, ఆసుపత్రులు, ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు, ఐవిఎఫ్ సెంటర్లను నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీనివాసరావు, హెల్త్ ఎడ్యుకేటర్ సునీతలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం



**కావలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వి.యన్.చక్రధర్‌బాబు తెలిపారు. ఈ ఎన్నికల్ని ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. శనివారం కావలి పట్టణంలోని జిల్లా ప్రజాపరిషత్ బాలికోన్నత, బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు ఆర్డీవో శీనానాయక్‌తో పరిశీలించారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు పరిశీలించి అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు కలెక్టర్ అందజేశారు.

**4 రెవెన్యూ డివిజన్ల పరిధిలో 169 పోలింగ్ కేంద్రాలు...**

నెల్లూరు జిల్లాలో మార్చి 13వ తేదిన ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నాలుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలో 169 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 129 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు డివిజన్ పరిధిలో 85 పోలింగ్ కేంద్రాలు, ఆత్మకూరు డివిజన్ పరిధిలో 25, కావలి డివిజన్ పరిధిలో 39, కందుకూరు డివిజన్ పరిధిలో 20 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం లక్షా 15 వేల 800 ఓటర్లు నమోదయ్యారన్నారు. వారిలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి లక్షా 7 వేల 635 మంది ఓటర్లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి 8 వేల 165 మంది ఓటర్లు వున్నారన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ఈ నెల 9వ తేది నుండి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో వుందన్నారు. ఈ నియమావళి ఖచ్చితంగా అమలు జరిగేలా మండలాల వారీగా ఎంసిసి టీములు, ఎఫ్ఎస్‌టి టీములు, అకౌంటింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.అలాగే పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహిస్తున్నామన్నారు. 95 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా, 74 పోలింగ్ కేంద్రాలను నార్మల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు.వేసిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ రోజున ఓటర్లకు తాగునీటి సదుపాయం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మార్చి 13వ తేదిన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ వుంటుందన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా శాంతిభద్రతలు, ఎన్నికల నియమావళి అమలు, మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్, ఎన్నికల సిబ్బందికి శిక్షణ, పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ పేపర్ మేనేజ్‌మెంట్, బ్యాలెట్ బాక్సుల సేకరణ, ఖర్చులపై నిఘా, మైక్రో అబ్జర్వర్ల నియామకం తదితర ఏర్పాట్లు పటిష్టంగా అమలయ్యేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి 1332 మంది పోలీస్ సిబ్బంది, 904 మంది పోలింగ్ సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ స్థాయిలోనే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను, రిసెప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# గ్రామస్తులు లేకుండానే ప్రజాభిప్రాయ సేకరణ




**వింజమూరు ,ఫిబ్రవరి25ప్రభాతవార్త:** వింజమూరు మండలం చాకలికొండ పంచాయతీ సమీపంలోని గోళవారిపల్లిలో శనివారం పర్యావరణ ప్రజాభిప్రాయసేకరణ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వింజమూరు మండలం చాకలికొండ గ్రామ పంచాయతీ సమీపంలోని గోళ్ళవారిపల్లి నారళ్ళగుట్టను మైనింగ్‌కు అనుమతించరాదని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శనివారం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా నారళ్ళ గుట్టవద్ద ఏర్పాటు చేసిన అభిప్రాయ సేకరణలో చాకలికొండ పంచాయతీ పరిధిలోని అనేక గ్రామాల ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనలేదు. బయట గ్రామస్తులతో ప్రజాభిప్రాయన సేకరణ చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నారళ్ళగుట్టను మైనింగ్‌కు అనుమతించేందుకు గత కొంతకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, కానీ గ్రామస్తులు మాత్రం ఏకతాటిపై నిలిచి మైనింగ్ పర్మిషన్ ఇస్తే మైనింగ్‌ను నిలుపుదల చేసి గ్రామాన్ని కాపాడుకునేందుకు ప్రాణాలైనా అర్పిస్తామని గ్రామస్తులంతా ముక్తకంఠంతో పేర్కొన్నారు. గ్రామస్తులు లేకుండా గ్రామసభనిర్వహించడం ఇదెక్కడి న్యాయమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. చాకలికొండ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 482లో మొత్తం విస్తీర్ణం 244.25 ఎకరాలు కాగా 15.25 ఎకరాలకు ఎ-1మినరల్ వారు దరఖాస్తు చేసుకోగా గ్రామస్తులు నిరాకరిస్తున్నారు.

గ్రామానికి సంబంధించిన సర్పంచ్ కానీ, ఎంపిటిసిసభ్యులు కానీ , గ్రామస్తులు లేకుండా గ్రామసభను నిర్వహించడం దారుణమన్నారు. ప్రభుత్వ అధికారులు గ్రామస్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మైనింగ్‌కు అనుమతించరాదని కోరారు. అలాకాకుండా ప్రజలకు వ్యతిరేకంగా అనుమతిస్తే ఆందోళనబాట పడతామని గ్రామస్తులు హెచ్చరించారు. గతంలో ఈ ప్రాంతంలో వరుస భూప్రకంపనలు వస్తు ప్రజలు భయాందోళనకు గురయ్యేవారన్నారు. ఇలాంటి ప్రాంతంలో మైనింగ్ చేపడితే రైతులు జీవనాధారమైన పాడిపశువులను కూడా అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

కావున జిల్లా పాలనాధికారి , డివిజనల్, మండల స్థాయి అధికారులు, ఇతర శాఖల అధికారులు గ్రామస్తుల అభిప్రాయాన్ని మన్నించి మైనింగ్‌కు అనుమతించరాదని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఒ శీనానాయక్, తహసిల్దార్ చొప్పారవీంద్రబాబు, కాలుష్యనియంత్రణమండలి అధికారి, ఆర్ఐ శిరాజ్, విఆర్ఒ లక్ష్మారెడ్డి, సర్వేయర్ ఖాదర్‌హుసేన్ , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు .

## భూహక్కు రీసర్వే పనులు వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన శాశ్వత భూహక్కు-భూరక్ష పథకం నిర్వహణలో భాగంగా నగర వ్యాప్తంగా రీసర్వే కార్యక్రమం వేగవంతం చేయాలని కమీషనర్ హరిత ఆదేశించారు.పట్టణ ప్రణాళికా విభాగం ఆధ్వర లో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు అంశాల పురోగతిపై ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాటా ్లడుతూ వార్డు సచివాలయం,ప్లానింగ్,రెవెన్యూ,సెక్రటరీలు, సమన్వయ పరుచుకుని రీసర్వే కార్యక్రమం పూర్తి చేయాలని ఆమె సూచించారు.సచివాలయ కార్యదర్శులు రోజువారీ ఈ కార్యక్రమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పని చేయాల్సి ఉంటుందన్నారు.అవసరమైన సమాచారం అందించడంలో వార్డు ప్లానింగ్ సెక్రటరీలు,రెవెన్యూ సెక్రటరీలు వారికి సహకరించాలని ఆదేశించారు.గడువులోగా రీసర్వే చేసి పూర్తి సమగ్ర సమాచారాన్ని ఆన్‌లైన్‌లోపొందు పరచాలని కమీషనర్ ఆదేశించడం జరిగింది.అలాగే నగరపాలక సంస్థ పరిధిలో వాణిజ్య ప్రకటనలుపన్నుల వసూలు వేగవంతం చేయాలని కోరారు.2016 నుండి ప్రకటనల పన్నులు బకాయిలు పూర్తిగా వసూలు చేయాలని సంబందిత సిబ్బందిని ఆదేశించారు.అలాగే టౌన్‌ప్లానింగ్‌లో కోర్టు కేసులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరారు.నగరపాలక సంస్థ ఆస్తులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని చెప్పారు.అనుమతి లేని లైఔట్లు గుర్తించి వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.రోడ్లు ఆక్రమిస్తున్న వారిపట్ల చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ అధికారుల దశయ్య,ధనుంజయరెడ్డి,ప్రకాష్‌బాబు,ప్రవీణ్,పలువురు సిబ్బంది హాజరైయ్యారు.

## శ్రీ తల్పగిరి రంగనాథస్వామి బ్రహోత్సవాలు విజయవంతం చేయండి



**నెల్లూరు టౌన్,ఫిబ్రవరి25,ప్రభాతవార్త** ఈ ఏడాది మార్చి 2వ తేదీ నుండి జరుగనున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి బ్రహోత్సవాలను విజయవంతం చేయాలని నెల్లూరు డివిజనల్ అధికారి ఏ.మలోల కోరారు.ఇందుకోసం ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేస్తున్నట్లు చెప్పారు.శనివారం రంగనాయక్‌పేటలోని దేవస్థానం ప్రాంగణంలో ఆర్డీవో అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతోసమావేశం జరిగింది.బ్రహోత్సవాలలో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.దేవస్థానం బ్రహోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సిబ్బంది పూర్తిస్థాయిలో నిమగ్నమైనట్లు వెల్లడించారు.మార్చి 2నుండి 13వ తేదీ వరకూ బ్రహోత్సవాలు జరుగుతాయన్నారు.మార్చి 2వ తేదీ సాయంత్రం 6గంటలకు ఈ కార్యక్రమానికి అంకురార్పణ జరుగుతుందని చెప్పారు.3న ధ్వజారోహణం,రాత్రి శేషవాహనం,4న సూర్యప్రభ వాహనం,రాత్రివేళ హంసవాహనం ఇలా 13తేదీ వరకూ జరిగిన అనంతరం చివరిరోజు తెప్పోత్సవం నిర్వహిస్తామని వెల్లడించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.వేసవికాలం ఉన్నందువల్ల ప్రత్యేకంగా చలువ పందిర్లు వేసి మంచినీటి సరఫరా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.పెద్దఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేయాలన్నారు.ఈ సమావేశంలో దేవాదాయశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి,సమాచార పౌరసంబంధాల అధికారి ఎం.వెంకటేశ్వర ప్రసాద్,దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శివకుమార్ ఆచారి,తహశీల్దార్ నిర్మలానందబాబా,ఈవో డి.వెంకటేశ్వర్లు,భూసేకరణ అధికారి మల్లికార్జునరావు తదితరులు హాజరైయ్యారు.

# ఉగాది నాటికి జిల్లా వ్యాప్తంగా గృహ ప్రవేశాలకు 16 వేల ఇళ్లు సిద్ధం



**కావలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** జిల్లాలో ఉగాది నాటికి 16 వేల ఇళ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ కె.వి.యన్.చక్రధర్‌బాబు తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు జగనన్న మెగా లేఅవుట్‌లో జగనన్న ఇళ్ల నిర్మాణాల్ని శనివారం జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చేపట్టిన నవరత్నాలు-పేదలందరికి ఇళ్ల నిర్మాణాల్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఎప్పటికప్పుడు నిర్మాణాల పురోగతిని తెలియజేస్తూ లక్ష్యాల్ని అధిగమించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘంలో వున్న ప్రతి లబ్దిదారునికి 35 వేల రూపాయలు ద్వారా రుణం మంజూరయ్యేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. హౌసింగ్ లబ్దిదారులు ద్వాక్రా గ్రూపులో లేకపోతే కొత్త గ్రూపు ఏర్పాటు చేయాలన్నారు. ఇళ్ళ రూఫ్ కాస్ట్ వరకు వచ్చిన ఇళ్లు అన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్, మున్సిపల్ అధికారులు ప్రతి రోజు పర్యవేక్షించి నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. పేదవాని సొంత ఇంటి కలను సాకారం చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గృహ నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందన్నారు.ఈ జిల్లాలో 69 వేల ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. లేఅవుట్ల వారిగా గ్రామ, మండల, డివిజన్, నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి గృహ నిర్మాణాలను వేగవంతంగా నిర్మించేలా ప్రతి శనివారం డ్రైవ్‌మోడ్‌లో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటి వరకు 6 వేల 250 ఇళ్లు పూర్తయి గృహ ప్రవేశాలకు సిద్ధంగా వున్నాయన్నారు. మరో ఆరు వేల ఇళ్లు రూఫ్ స్థాయిలో వున్నాయన్నారు. ఉగాది నాటికి జిల్లాలో 16 వేల ఇళ్లు పూర్తి చేసి మెగా గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులు త్వరగా ఇళ్లు నిర్మించుకునేలా స్వయం సహాయక సంఘంలో వున్న ప్రతి లబ్దిదారునికి 35 వేల రూపాయలు వడ్డీ లేని రుణం అందజేయడం జరుగుతుందన్నారు. మెటీరియల్ కొరత లేదన్నారు. ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. సబ్సిడీతో ఇనుము, సిమెంటు ఇస్తున్నామన్నారు. గృహ నిర్మాణాల పట్ల లబ్దిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులు అధికారులకు సహకరించి త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలతో పాటు జగనన్న కాలనీలలో విద్యుత్, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టిని సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. హౌసింగ్ పిడి వెంకట దాసు, కావలి ఆర్డీవో శీనానాయక్, ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహశీల్దార్ మాధవరెడ్డి, ఎంపిడివో సుబ్బారావు, హౌసింగ్, విద్యుత్ శాఖ అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నమ్ముకున్న వారికి న్యాయం చేసేదే వైఎస్సార్ కుటుంబం



**కోవూరు,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** వైఎస్సార్ కుటుంబాన్ని నమ్ముకున్న వారికి వారు న్యాయం చేస్తారనే దానికి నిదర్శనమే శాసన మండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎంపికైన మేరిగ మురళియే తార్కాణం అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక రుక్మిణీ కల్యాణమండపంలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనను భారీ పూలమాల, శాలువా, కిరీటంతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభం నుంచి మురళి పార్టీని నమ్ముకుని అధ్యక్షుడిగా ఎంతోకాలం పనిచేశారన్నారు. తృటిలో గూడూరు ఎమ్మెల్యేగా కావాల్సిన వ్యక్తి అయినా ఎక్కడా పార్టీని, ముఖ్యమంత్రిని విమర్శించకుండా ఒక మంచి నాయకుడిగా పార్టీలో కొనసాగారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆయనను ఎంపీటీసీల కోటాలో శాసనమండలి సభ్యులుగా నియమించి రాష్ట్రంలోనే ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎంపికైన వ్యక్తి మురళియే అన్నారు. అటువంటి వ్యక్తిని ఈ రోజు కోవూరులో ఘనంగా సత్కరించి సన్మానం చేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి సంఘం కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ ఎన్. సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మురళి, కోఆప్షన్ సభ్యులు జుబేర్ బాషా, మండల సచివాలయాల కన్వీనర్ కె. ప్రసాద్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నేతలుఅల్లంరాజా,గాజుల మల్లికార్జునరావుకె.మల్లికార్జున, చిరంజీవి,అంజన్‌రావు,సాయియశ్వంత్‌రెడ్డి,నాగరాజు,శ్రీనివాసులురెడ్డి,జగదీష్,పెద్దసంఖ్యలోకార్యకర్తలు ఉన్నారు.

## సమావేశాలకు అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలి



**కోవూరు,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో మూడు నెలలకు ఒక పర్యాయం జరిగే సర్వసభ సమావేశాలకు మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీపీ టి. పార్వతి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి సమావేశాలకు అధికారులు హాజరైతేనే సభ్యులు అడిగే ప్రశ్నలకు సరైన సమాదానం లభిస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రానున్న సమావేశాలకు తప్పనిసరిగా ప్రతి అధికారి హాజరుకావాలన్నారు. ఈ సందర్భంగా లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ లేగుంటపాడు, జమ్మిపాలెం ఇసుక రీజ్‌లకు ఎటువంటి అనుమతి లేకుండా, రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్నారన్నారు. దీనిపై అడిగే నాథుడే లేడన్నారు. అదేవిధంగా రైతు విద్యుత్ కనెక్షన్ కావాలని సంబంధిత విద్యుత్ శాఖను అడిగితే వాటి మంజూరుకు అనేక పత్రాలు కావాలని అడిగే ఆ శాఖ అధికారులు పెన్నానది పరివాహక ప్రాంతాల్లో ఇష్టానుసారంగా విద్యుత్ కనెక్షన్లు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అదేవిధంగా గత వ్యవసాయ సీజన్‌కు తోలిన ధాన్యానికి సంబంధించి బాడుగలు నేటికీ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేగూరు, పోతిరెడ్డిపాలెం, పాటూరు ఎంపీటీసీ సభ్యులు తమ గ్రామాల్లో మంచినీటికి ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని, అదేవిధంగా మురికి కాలువలు సైతం సక్రమంగా పూడిక తీయక విషజ్వరాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎంపీడీవో శ్రీహరి స్పందిస్తూ మురికి కాలువలు తీయించి పాగింగ్ చేసి దోమల నివారణకు చర్యలు చేపట్టేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిదంగా పాటూరు గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖలను సమన్వయం చేసుకుని మండలాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉండేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్, ఏఈలు పరమేశ్వరలింగం, భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఏఎస్‌డబ్ల్యూ మనోజ్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళులు



**కోవూరు,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడులోని రుక్మిణీ కల్యాణమండపంలో శనివారం నిర్వహించిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల శిక్షణా శిబిరంలో ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ చిత్రపటానికి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు మేరిగ మురళిలు పూలమాల వేసి నివాళులర్పించారు. అటువంటి మహనీయుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి సంఘం కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ ఎన్. సుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

## స్వామివారికి అభిషేక పూజలు

**కోవూరు,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో శనివారం స్వామివారికి అర్చకులు సుబ్బయ్య స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఏడీని పరామర్శించిన చేజర్ల



కోవూరు,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, విశ్రాంత విద్యుత్ శాఖ ఏడీ పి. ఆదిశేషయ్య మాతృమూర్తి కామేశ్వరమ్మ ఇటీవల మృతిచెందారు. శనివారం వారి నివాసంలో ఆదిశేషయ్యను వారి కుటుంబ సభ్యులను జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు రవికుమార్, జి. నరసింహ, విజయ్, గోపాల్, వెంకటేష్‌లు ఉన్నారు.

## బోగోలులో ఊపందుకున్న పక్కా గృహాల నిర్మాణాలు



**బిట్రగుంట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ప్రభుత్వం నవరత్నాల పథకాలలో భాగంగా పేదలందరికి పక్కా గృహాలు వివిధ లేఅవుట్లలో నిర్మాణాలు ఊపందుకున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాటికి పక్కా గృహాల నిర్మాణాలన్ని పూర్తి చేసి ప్రారంభించాలన్న సంకల్పంతో వివిధ శాఖల అధికారుల సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమం పురోగతిలో వుంది. మండలంలోని వివిధ లేఅవుట్లలో 954 పక్కా గృహాలు మంజూరు కాగా 234 మినహా మిగిలినవి వివిధ నిర్మాణ దశల్లో వున్నాయి. జగనన్న లేఅవుట్లలో తొలుత నిర్మాణాలకు లబ్దిదారులు ఆసక్తి కనపర్చకపోయినప్పటికీ ప్రభుత్వం అందుబాటులో ఇసుక, స్టీల్, సిమెంటు తీసుకురావడంతో పాటు స్వయం సంఘాల ద్వారా రుణాలు ఇవ్వడం, మౌలిక సదుపాయాలు కల్పించడంతో వేగవంతమయ్యాయి. ఈ సందర్భంగా హౌసింగ్ ఎఇ వెంకటయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, మండల ప్రత్యేకాధికారి ఆదేశాల మేరకు ప్రతి శనివారం హౌసింగ్‌డే పురస్కరించుకొని అందరి సహకారంతో వీటి నిర్మాణాల్ని వేగవంతం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇంకా పక్కా గృహాలు నిర్మాణాలు ప్రారంభించని లబ్దిదారులు నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు వచ్చి సొంతింటి కలను నెరవేర్చుకోవాలని ఆయన కోరారు.

## మార్చి 2 నుంచి కచ్చేరిమిట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**కావలి రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** కావలి పట్టణం కచ్చేరిమిట్ట బాలాజీవీధిలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 2వ తేది నుంచి 11వ తేది వరకు జరుగుతాయని ఆలయ బాధ్యులు తెలిపారు. ఆలయంలో శనివారం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాల్ని ఆవిష్కరించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అన్నవరం వెంకట సత్యనారాయణ, కార్యనిర్వాహకులు తిరివీధి ప్రసాద్, గణపతిరాజు, మారుతీరావులు మాట్లాడారు. శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి జరుగుతున్నట్లుగానే ఈ ఏడాది కూడా వైభవోపేతంగా నిర్వహస్తున్నామన్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో కావలి పటణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఇటీవలకాలంలో దేవస్థానం నందు చిన్నచిన్న పొరపాట్లు వున్నాయని వాటిని అధిగమించడం జరిగిందన్నారు. అర్చకులు బుర్రా శేషాచార్యులు ఈ బ్రహ్మోత్సవాల దగ్గర నుండి ఆయనకు ఓపిక వున్నంత వరకు ప్రధాన అర్చకులుగా వ్యవహరిస్తారన్నారు. ఆలయ అభివృద్ధికి, ఆలయానికి భక్తులు వచ్చే విధంగా ప్రతి శనివారం పల్లకీ సేవ జరిగే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ దేవస్థానాన్ని ఆధ్యాత్మికంగా వుండే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ బ్రహ్మోత్సవాలు ఎటువంటి విమర్శలకు తావులేకుండా బ్రహ్మాండంగా గోవిందనామ స్మరణ మారుమోగేలా నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సభ్యులు పి.ఎల్.కాంతారావు, నరహరి హరిబాబు, ఏనుగులబావి సర్పంచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వమే కీలకం

**కలువాయి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వమే కీలకమని మండల జనసేన పార్టీ నాయకులు పేర్కున్నారు.శనివారం మండలంలోని పర్లకొండ గ్రామంలో జనసైనికుల పల్లిబాట కార్యక్రమంలో భాగంగా మూడోవిడతజనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సందర్బంగా ప్రజలతో మమేకమై సభ్యత్వ కరపత్రాలను అందజేసి సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలు అధినేత పవన్‌కళ్యాణ్ భావజాలాలను పార్టీ సిద్దాంతాలను వివరించి సభ్యత్వాలు నిర్వహించడం జరిగిందని నాయకులు తెలిపారు.దేశంలో ఏ పార్టీ చేయని విధంగా 5 లక్షల ప్రమాదభీమాతోపాటు 50 వేల మెడికల్ ఇన్సూరెన్స్ ఇస్తున్న ఏకైక రాజకీయపార్టీ జనసేన పార్టీ అని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీరాం వెంకటపతి,పువ్వాడి నరేష్,సుంకు రామకిషోర్,రామకృష్ణా,శ్రీ హరి, వీరమహిళలు ప్రవల్లిక తదితరులు పాల్గోన్నారు.

## బాధితులకు ఆర్దిక సహాయం



**ఉదయగిరి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో ని ఎస్‌సి కాలనీకి చెందిన చేవూరు చిన్నాకి ఆరోగ్య పరమైన ఇబ్బంది కలగడం వలన జి.ఎంకె ట్రస్టు అధినేతగుంటుపల్లి మాలకొండయ్య చౌదరి 5 వేల రూపాయాలు ఆర్దిక సహాయం అందించారు.ఈకార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వెంకటేశ్వర్లు,ఎస్‌కె జానీ ,సుమన్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో దర్శి హరినారాయణ మృతి



**బుచ్చి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన దర్శి హరినారాయణ (60) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.నెల్లూరు నుండి బుచ్చిరెడ్డి పాలెంకి స్కూటర్‌పై వస్తున్న ఆయన రేబాల సమీపంలో కళ్ళు తిరిగిబైకు రోడ్డు పక్కను వున్న సిమెంట్ పైకి ఢీకొని అక్కడిక్కడే మృతి చెందారు.విషయం తెలిసిన వెంటనేబుచ్చిరెడ్డిపాలెంలోని ఆర్యవైశ్యులు,వ్యాపారవర్గాలకు చెందిన వారు పెద్దఎత్తున సంఘటనా స్థలానికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వక్స్‌బోర్డు డైరక్టర్‌కి ఘన సన్మానం



ఉదయగిరి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని జిల్లా వక్స్‌బోర్డు పాలక వర్గాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినియమించిన సందర్బంగా జిల్లా ఉర్దూ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు జిల్లా వక్స్‌బోర్డు డైరక్టర్ గడియాల్సి యజ్దానిని శనివారం ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా ఉర్దూ ఉపాధ్యాయ సంఘం నాయకులు గడియాల్సి షఫి,షేక్ దావూద్ మాట్లాడుతు ఉర్దూ భాషాభివృద్ధికి ముస్లీం పవిత్రస్థలాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ఉర్దూ ఉపాధ్యాయ సంఘం నాయకులు ముస్లీం నాయకులు పాల్గోన్నారు.

## బుచ్చిలో స్వచ్‌భారత్ ర్యాలీ

**బుచ్చి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం లోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో శనివారం స్వచ్ఛభారత్ ర్యాలీని నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,కమీషనర్ చంద్రశేకర్‌రెడ్డి హాజరై కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమం పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ నేతృత్వంలో నిర్వహించారు. విద్యార్థులు ప్రతి ఇంటికి వెళ్లి స్వచ్ఛభారత్ కరపత్రాన్ని ఒక గుడ్డ

**పాస్ పోర్టులు పోయినవి**

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణానికి చెందిన Dr. మండవ వెంకటేశ్వర్లు, S/o. లక్ష్మయ్య పాస్ పోర్ట్ నెం.A2610896, మండవ ఇందిర, W/o. Dr. మండవ వెంకటేశ్వర్లు పాస్ పోర్ట్ నెం. A2610187 గల పాస్ పోర్టులు కావలిలో జిరాక్స్ తీసుకుంటుండగా పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబరులకు తెలియజేయగలరు.

సెల్: 9966042444, 8500173937




సంచిన ఈ సందర్బంగా అందజేశారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు బుచ్చి నగరం ప్లాస్టిక్ నగరం గా మారాలని దానికి నగర ప్రజలు సహకరించాలని ముఖ్యంగా విద్యార్దులు ఈ సందేశాన్ని తమ తల్లి దండ్రులకు అందజేసి ప్లాస్టిక్ సంచులు,ప్లాస్టిక్ కప్పులు వాడకుండా అందరు ప్రయత్నించేయాలని సూచించారు. బుచ్చిపట్టణానికి కేంద్ర ప్రభుత్వంస్వచ్ఛపురస్కారం లభించే విధంగా అందరం ప్రయత్నించేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులు పెద్దఎత్తున పాల్గోని ర్యాలీ చేశారు.

## సర్వసభ్య సమావేశంలో సమస్యలపై చర్చ

**ఉదయగిరి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని స్త్రీశక్తి భవనంలో సర్వసభ్యసమావేశం జరిగింది.ఈ సమావేశానికి మండల అద్యక్షురాలుమూలే పద్మజారెడ్డి అద్యక్షత వహించారు.ఈ సందర్బంగా పలుశాఖల అధికారులతో అభివృద్ది పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కొన్ని అభివృద్ది పనులకు తీర్మానాలు చేశారు.మండల శాఖ అధికారులు సమన్వయంతో ఉదయగిరి మండలాన్ని అభివృద్ది పదంలో నడిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ మండల పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు ,విఆర్‌ఒలు పాల్గోన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా విష్ణు శంఖారావం వాయిదా



**అల్లూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** ఎమ్మెల్సీ ఎన్నికలు కారణంగా విష్ణు శంఖారావం కార్యక్రమం వాయిదా వేసినట్లు విష్ణు అనుచరులు తెలిపారు. అల్లూరులోని కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి నివాసంలో శనివారం విష్ణు అనుచరులు గోసల గోపాల్‌రెడ్డి, అనంతరాజు బాలకృష్ణరాజులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండటంతో విష్ణు శంఖారావాన్ని తాత్కాలికంగా వాయిదా వేశామన్నారు, ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తి కాగానే విష్ణు శంఖురావాన్ని కొనసాగిస్తామన్నారు. ఆదినారాయణపురం, పలు కాలనీల్లో వారం రోజుల నుంచి మంచినీటి సరఫరా ఆగిపోయిందన్న సమాచారం తమ దృష్టికి కాగా కమిషనర్ పణికుమార్‌ని మాట్లాడగా ట్యాంకర్లతో మంచినీటి సరఫరా చేస్తామని, పైపులైన్ల మరమ్మతులు చేపడతామని చెప్పారన్నారు. ఈ సమావేశంలో ఎర్రటపల్లి శేఖర్‌రెడ్డి, వెంకయ్య, బాలు, దైవసహాయం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ గెలుపుకు కృషి చేయాలి

**వెంకటాచలం పిబ్రవరి 25 ప్రభాతవార్త** పట్టుబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ది కంచర్ల శ్రీకాంత్ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వెంకటాచలం మండల టిడిపి అద్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ సూచించారు.మండలంలో ఎమ్మెల్సి కంచర్ల శ్రీకాంత్‌కు మద్దతూగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మండలంలోని ప్రభుత్వ అసుపత్రి,ప్రవేట్ విద్యాలయాలో కంచర్లకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ అదేశాలు మేరకు మండలంలోని విద్యా సంస్దలు,ఉపాద్యాయలకు ఎమ్మెల్సి ఎన్నికలో శ్రీకాంత్‌ను గెలిపించాలని కోరారు.ఈకార్యక్రములో బిసి సెల్ కార్యదర్శి వల్లెపు మునుస్వామి,కార్యదర్శి అస్తోటి నాగరాజు,మండల కార్యదర్శి దాసి చక్రదర్ సండి రమణయ్య తదితరులు పాల్గోన్నారు.

## సోమిరెడ్డి పరామర్శ

**వెంకటాచలం పిబ్రవరి 25 ప్రభాతవార్త** మండల పరిదిలోని పాలిచర్లపాడు గ్రామానికి చెందిన టిడిపి నేత గడ్డం విజయకూమర్ భవ్య దంపతులు కూమరుడు భార్గవ్‌రామ్ (14) ఇటీవల స్వర్గస్తుల య్యారు.పారిచర్లపాడు ఉత్తర క్రీయలు నిర్వహించారు.ఈకార్యక్రమానికి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజర్య భార్గవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు.భార్గవ్ కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపారు.

## కలవల్లలో వైసీపీ అవగాహనా కార్యక్రమం

**వలేటివారిపాలెం పిబ్రవరి 24, ప్రభాతవార్త** మండలంలోని కలవళ్లలో శనివారం స్దానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారధులకు రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయావకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వలేటివారిపాలెం మండల జేసీఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, మండల మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి తదితరులు పాల్గొని ఇందుకు అవసరమైన విధివిదానాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం అధిష్టానం ఆదేశానుసారం ప్రణాళికాబద్దంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు మరియు ప్రజల అవసరాలు, సమస్యలు తదితర అంశాలపై ప్రజలతో చర్చించాల్సిన బాద్యత కన్వీనర్లు, గృహసారధులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుగ్గిరాల రాఘవులు, వైసీపీ నేత వెంకటస్వామి, నాగిరెడ్డి వేణుగోపాలరెడ్డి స్దానిక నేతలు స్వర్ణ మాలకొండయ్య, స్వర్ణ మాల్యాద్రి, మోదేపల్లి ఆదినారాయణ, మూలగిరి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## " ఇంటిదొంగను దేవుడు కూడా కనిపెట్టలేరు " పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



**కొడవలూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** " ఇంటిదొంగను దేవుడు కూడా కనిపెట్టలేరు " అనే సామెత వైఎస్ఆర్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిజం అయిందని తెలుగుదేశంపార్టీ కోవూరు నియోజకదర్గం ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాళెంలోని, పిఎస్ఆర్ కళ్యాణ మండపం నందు శనివారం టీడీపీ మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి నిర్వహించిన విలేకర్ల సమావేశానికి కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యేగా నేటికి 45 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా నియోజకవర్గం నుంచి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంశంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, బాబాయి అయిన వైఎస్ వివేకానంద హత్య మార్చి 15వతేది 2019సంవత్సరమున జరగిందని పేర్కొన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ గుగుల్స్ టేక్‌వోవర్స్‌లోని లోకేషన్ పిన్ ద్వారా, ఫోన్ కాల్ హిస్టరీ ద్వారా ఎవరైతే ఈ హత్యకు పాల్పడ్డా వైఎస్ అవినాష్‌రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి వాళ్ల అనుచరులు గంగిరెడ్డి, దస్తగిరి తదితరులు ఆ ఆవరణంలోనే ఉన్నారు అని గుర్తించి, వారిని దర్యాప్తు చేస్తున్నారు అని తెలిపారు. ఈ హత్యలో " గొడ్డలి పోటు నుంచి గుండె పోటు" వరకు రాసిన కథనం ఎవ్వరు రాశారో ముందు ఆవిషయాని బయట పెట్టాలని అని విమర్శించారు. హత్య జరిగిన రోజు ఉదయం వైఎస్ అవినాష్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో వైఎస్ వివేకానందరెడ్డి గుండెపోటుకు గురైనారు అని ప్రకటించారని, అంతేకాక విజయసాయిరెడ్డి కూడా గుండెపోటుకు గురైనాడిని ప్రకటించాగా, అదేరోజున సాయింత్ర వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గుండుపోటు కాదు గొడలి వేటుకు గురైనాడు అని చెప్పటం జరిగిందని అన్నారు. నిందితుల్ని కాపాడుకునే ప్రక్రియలో అనేక సినిమా డైరెక్షన్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నాడని వెల్లడించారు. ఎది ఏమైనా తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తుందని వైఎస్ వివేకానందరెడ్డి కుటుంబానికి నారా చంద్రబాబు నాయుడు నాయం చేస్తారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి చెముకుల కృష్ణచైతన్య, పోలంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, కోడురు బుజ్జిరెడ్డి, గరికపాటి రాజేంద్ర, మురళీ తదితర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

